2010 1 S.C.R. 801

C.I.T. ముంబై

వర్సెస్

M/s. ఎంప్టి పాలీ-యార్న్ ప్రైవేట్ లిమిటెడ్

(సివిల్ అప్పీలు నెం.786/2010)

జనవరి 20, 2010

[S.H. కపాడియా మరియు H.L. దత్తు, న్యాయమూర్తులు]

*ఆదాయపు పన్ను చట్టము, 1961:*

*సెక్షన్ 80 IA – 'తయారుచేయుట' – పాక్షికంగా తయారు చేయబడిన నూలును వడికి పనికి వచ్చునట్లుగా చేయుట (POY) - నిర్ణయం: పద్ధతి అనుదానిని నిపుణుడి యొక్క అభిప్రాయమును దృష్టి యందు ఉంచుకొని, ఏదైతే వ్యతిరేకించబడలేదో, POY పాక్షికంగా తయారు చేయబడి, వడికి మరియు అల్లిన, నేతకు సరిపడిన నూలుగా తయారు చేయబడి వస్త్రముగా తయారు చేయబడుతుంది – అట్లు POY ని నేరుగా బట్టలు నేయుటకు ఉపయోగించలేము - నిపుణుని ప్రకారంగా మందము మరియు మడతలు, థెర్మో మెకానికల్ ప్రాసెస్, ఏదైతే అల్లిన నూలుగా తయారు చేస్తుందో, ఆ పద్ధతి ద్వారా POY ని అల్లిన నూలుగా చేస్తారు – ఒకవేళ థెర్మో మెకానికల్ పద్ధతిని వివరంగా పరీక్షించినట్లయితే, నూలును వడుకుట మరియు అల్లుట, POY ను అల్లిన నూలుగా తయారు సందర్భము నందు, వొడికిన నూలుగా తయారు చేయటమే అవుతుంది – ఇది కాకుండా, 2009 నందు సవరించబడిన ఆదాయపు చట్టము ప్రకారము, M/s. ఒరకిల్ సాఫ్ట్ వేర్ వ్యాజ్యము నందు సర్వోన్నత న్యాయస్థానుముచే ఇవ్వబడిన పరీక్ష, యెప్పుడైతే "తయారీ" అన్న పదము యొక్క నిర్వచనము ఆర్థిక చట్టము నెం. 2/2009 ను, "తయారీ" అన్నది ఇతర విషయములతో పాటుగా ఒక నూతన, భిన్నమైన, వస్తువు లేదా సరుకు లేదా వస్తువు వేరైనా రసాయన మిశ్రమము లేదా సమగ్ర నిర్మాణము చేత ఉనికి సంతరించుకుంటుందో అది "తయారీ" అనబడింది – అట్లు, థెర్మో మెకానికల్ పద్ధతి కూడా నూలు తయారీ నందు నిర్మాణాత్మక మార్పు తెస్తుంది, ఒక వేళ అది "తయారీ" పద్ధతి అవునా కాదా అన్న విషయాన్ని చర్చించుటకు ముఖ్యమైన పరీక్షగా చెప్పబడింది; - అట్టి ఉత్పత్తి యొక్క పేరు, నిర్మాణము, ప్రకృతి అనునవి, ఆ పద్ధతి "తయారీ" నా కాదా అని నిర్ణయించుట యందు సూచికలుగా పరిగణలోనికి తీసుకొనబడుతాయి.*

★ *C.I.T. వర్సెస్ M/s. ఒరాకిల్ సాఫ్ట్వేర్ ఇండియా లిమిటెడ్* 2010 (1) SCALE 425పై, ఆధారపడబడింది.

*కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ముంబై-V వర్సెస్ స్వస్తిక్ రాయోన్ ప్రాసెసర్స్*, 2007 (209) ELT 163 (SC) వర్తించదు.

*'తయారీ – ఉత్పత్తికి సంబంధించిన పద్ధతిని పరీక్షించుట – నిర్ణయం: సర్వోన్నత న్యాయస్థానము ఎగుమతి మరియు దిగుమతి చట్టము (Customs Act); ఉత్పత్తి పైన విధింధే పన్ను చట్టము (Excise Act); ఆధాయపు పన్ను చట్టము (Income Tax Act); ఏ చట్టము క్రింద అయిన కానీ ప్రస్తుతము ప్రశ్నించబడిన ఉత్పత్తికి సంబంధించి వర్తించు పద్ధతికి సంబంధించిన పరీక్షను, నిఘంటువు అర్ధము అనుసరించకుండా సిఫారసు చేయమని తెలిపింది. ఈ సిఫారసు సంవత్సరాలుగా అనుసరించబడలేదు. మదింపుదారుడు ఇవ్వబడిన పద్ధతిపై తన అభిప్రాయము ఒక ఒకవేళ ఇచ్చినప్పటికి కూడా; సాధ్యమైన చోట కూడా శాఖాపరంగా వ్యతిరేక అభిప్రాయము సమర్పించలేదు. అయితే, ముందస్తుగా, ఈ కేసు నందు, ముంబై విశ్వ విద్యాలయము ఇచ్చిన అభిప్రాయానికి వ్యతిరేకమైన అభిప్రాయము ఇచ్చుట సాధ్యపడలేదు. ఈ తీర్పు ఈ కేసు నందలి వాస్తవములకు మాత్రమే పరిమితము చేయడమైనది. దాని అంతటా అదే అల్లుట గాని వదుకుటగాని, ప్రతి విషయము నందు "తయారీ" అనుటకు వీలు కాదు. పాక్షికంగా సిద్ధమైన నూలును థెర్మో మెకానికల్ పద్ధతితో పొందుపరుచబడిన అల్లుట మరియు వదుకట నట్టి పద్ధతి "తయారీ" – కేంద్రము ఉత్పత్తి పైన విధింధే పన్ను చట్టము (Central Excise Act, 1944) – ఎగుమతి మరియు దిగుమతి చట్టము (Customs Act, 1962) – భారత రాజ్యాంగము, 1951 – 141వ అధికరణము.*

*పదాలు మరియు పదబంధాలు:*

*'తయారీ' అనే పదానికి అర్ధము – ఆదాయపు పన్ను చట్టము, 1961 నందలి సెక్షన్ 80 IA ప్రకారము.*

## కేసు లా సూచన

| | | |
|---|---|---|
| 2010 (1) SCALE 425 | ఆధారపడబడింది | పేరా 7 |
| 2007 (209) ELT.163 (S.C.) | వర్తించదు | పేరా-9 |

**సివిల్ అప్పీలు అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.**786/2010.

C.A.నెం. 787,788,789, 790, 791, 792of 2010

తో

బొంబాయి ఉన్నత న్యాయస్థానము I.T.A. నెం.1393/2000లో తేదీ:27.02.2008 నాడు వెలువరించబడిన తీర్పు మరియు ఆదేశముల నుండి.

శ్రీ అరిజిత్ ప్రసాద్, రాహుల్ కౌశిక్, B.V. బలరామ్ దాస్, అప్పీలుదారు తరపున.

శ్రీ V. లక్ష్మి కుమారన్, శ్రీ అలోక్ యాదవ్, శ్రీ అంకుర్, శ్రీ M.P. దవనాథ్, ప్రతివాదుల తరపున.

న్యాయస్థానము ఈ క్రింది ఉత్తరువులను వెలువరించింది

**ఉత్తర్వులు**

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. ఇరు పక్షాల న్యాయవాదుల వాదనలను ఆలకించినాము.

3. ఈ పౌర అప్పీళ్ళ యందు నిర్ణయము కొరకు ఉదయించే చిన్న ప్రశ్న యేమంటే: ఆదాయపు పన్ను చట్టము, 1961 యొక్క 80 IA ప్రకారము పాక్షికంగా అల్లబడి, సిద్దము చేయబడిన నూలును (POY) తయారీ అనబడుతుందా?

4. ఈ పౌర అప్పీళ్ళ సమూహంలోని ప్రధాన విషయము – C.I.T. ముంబై వర్సెస్ M/s ఎంప్టి పాలీ-యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ (సివిల్ అప్పీల్ S.L.P.(C) నెంబర్ 26482/2008 నుండి ఉత్పన్నమైనది), ఇందులో ప్రధాన అంశము మదింపు సంవత్సరము 1996-97.

5. సర్వోన్నత న్యాయస్థానము పదే పదే ఎగుమతి మరియు దిగుమతి చట్టము (Customs Act); ఉత్పత్తి పైన విధింధే పన్ను చట్టము (Excise Act); ఆదాయపు పన్ను చట్టము (Income Tax Act); ఏ చట్టము క్రింద అయిన కానీ ప్రస్తుతము ప్రశ్నించబడిన ఉత్పత్తికి సంబంధించి వర్తించు పద్ధతి పరీక్ష , నిఘంటువు అర్ధము అనుసరించకుండా పరీక్షించమని సిఫారసు చేయమని

తెలిపింది. ఈ సిఫారసు సంవత్సరాలుగా అనుసరించబడలేదు. మదింపుదారుడు ఇవ్వబడిన పద్ధతిపై తన అభిప్రాయము ఒకవేళ ఇచ్చినప్పటికి కూడా; సాధ్యమైన చోట కూడా శాఖాపరంగా వ్యతిరేక అభిప్రాయము సమర్పించలేదు. అయితే, ముందస్తుగా, ఈ కేసు నందు, ముంబై విశ్వ విద్యాలయము 10 జులై, 1999 నాడు ఇచ్చిన అభిప్రాయానికి వ్యతిరేకమైన అభిప్రాయము ఇచ్చుటకు సాధ్యపడలేదు.

6. పై ఉపోద్ఘాతము ప్రకారము, మనము POY యొక్క అల్లుట మరియు వడుకుట “తయారీకి” దారితీస్తుందా అను విషయాన్నీ పరీక్షించాలి. ముందుగా మేము, స్పష్టము చేయదలచుకున్నది యేమిటంటే, ఈ మా యొక్క తీర్పు, ప్రతి తీర్పునందు అల్లుట మరియు వడుకుట “తయారీ” ని చేయుట అని కాదు అని ఆర్ధము చేసుకొనరాదు, అని స్పష్టము చేయుట జరిగింది. ప్రతి కేసు, మదింపుదారుడు అనుసరించిన పద్ధతిని పరిశీలించాల్సి ఉంటుంది.

7. నైపుణ్యవంతుడు ఇచ్చిన అభిప్రాయము వెలుగులో పద్ధతిని పరీక్షించగ, ఏదైతే వివాదించబడలేదో, POY అనునది ఒక పాక్షికంగా ముగించబడిన, చుట్టుటకు గాని అతికించుటకు గాని వీలుకాని అల్లిన నూలు అని, అది అల్లిన నూలును తయారు చేయుటకు ఉపయోగపడుతుందని, ఇది క్రమంగ బట్టలు తయారు చేయుటలో ఉపయోగించవచ్చు. వేరొక విధంగా చెప్పాలంటే POY ను నేరుగా బట్టలు తయారు చేయుటకు ఉపయోగించలేము. నిపుణుల ప్రకారము థెర్మో మెకానికల్ పద్ధతి ద్వారా ముడతలు, దళసరి తనము ఒక పద్ధతి ద్వారా POY గా ప్రవేశ పెట్టబడుతుందనియు ఇది POY ను అల్లిన నూలుగా మారుస్తుంది. ఒకరు, ఒకవేళ ఈ థెర్మో మెకానికల్ పద్ధతిని వివరంగా పరీక్షించినట్లయితే, POY నూలును అల్లు ప్రక్రియ యందు, నూలును అల్లుట మరియు వడుకుట అనునది తయారీగా ఉపయోగపడుతుంది. ఈ స్థితి యందు మేము CIT వర్సెస్ M/S. ఒరాకిల్ సోఫ్ట్వేర్ ఇండియా లిమిటెడ్ (2010 (1) SCALE 425) తీర్పు నందలి పారాగ్రాఫ్ 10 ను ఈ క్రింద తిరిగి పొందుపరుస్తున్నాము.

> “తయారీ” అన్న పదము ఒక మార్పును సూచిస్తుంది; కానీ, ప్రతి మార్పు తయారీ కాదు, వాస్తవంగా, ప్రతి వస్తువు నందలి మార్పు శ్రామికుల కార్య సాధన మరియు నైపుణ్యము యొక్క ఫలితమే. అయితే, తయారీ పరీక్షపై పద్ధతి సందర్భములో చూడాలి. ఒక వేళ, ఒక ప్రక్రియ/విధానము ఒక సరుకును గాని లేదా వస్తువు, ఉపయోగించుటకు తగినది, యేదైతే అట్లు కనుక ఉపయోగపడదో, అప్పుడు అట్టి ప్రక్రియ/విధానము “తయారీ” అన్న పదము నిర్వచనములోనికి వస్తుంది.”

8. ఈ కేసు నందలి వాస్తవాలకు పై పరీక్షను వర్తింపచేసినట్లయితే, POY అనునది సరాళంగా వస్త్రముల తయారీ కొరకు అనుకరణ ఉపయోగించుటకు పనికి రాదు. అది థెర్మో మెకానికల్ ప్రాసెస్ అను ప్రక్రియ/పద్ధతి ద్వారా, POY ని అల్లిన నూలుగా మార్చిన అనంతరము, అది క్రమంగా వస్త్రమును తయారు చేయుటకు ఉపయోగపడుతుంది, ఇచట మరొక అంశమును ప్రస్తావించాల్సిన అవసరముంది. ఇది కాకుండా, 2009 నందు సవరించబడిన ఆదాయపు చట్టము ప్రకారము, M/s. ఒరకిల్ సాఫ్ట్ వేర్ వ్యాజ్యమునందు సర్వోన్నత న్యాయస్థానముచే ఇవ్వబడిన పరీక్ష, యెప్పుడైతే “తయారీ” అన్న పదము యొక్క నిర్వచనము ఆర్థిక చట్టము నెం.2/2009 నను, “తయారీ” అన్నది ఇతర విషయములతో పాటుగా ఒక నూతన, భిన్నమైన, వస్తువు లేదా సరుకు లేదా వస్తువు వేరైనా రసాయన మిశ్రమము లేదా సమగ్ర నిర్మాణముచేత ఉనికి సంతరించుకుంటుందో అది “తయారీ” అనబడింది. ఈ నిర్వచనాన్ని ప్రస్తుత కేసుకు వర్తింపచేసినపుడు, థెర్మో మెకానికల్ ప్రాసెస్ కూడా నూలులోనే నిర్మాణాత్మక మార్పులను కూడా తెస్తుంది, ఇది అట్టి పద్ధతి తయారీనా కాదా అన్న విషయాన్ని చర్చించుట యందు ఒక ముఖ్య విషయము. దాని నిర్మాణము; స్వభావము, దాని ఉపయోగము, మరియు ఆ ఉత్పత్తి యొక్క పేరు, అట్టి పద్ధతి తయారీనా కాదా అన్న విషయాన్ని తీర్మానించునప్పుడు పరిగణలోనికి తీసుకోవలసిన సూచనలు.

9. దీనిని ముగించుటకు ముందు, శాఖ తరపున హాజరైన న్యాయవాది మా ముందు ఈ న్యాయ స్థానము యొక్క ఒక ద్విసభ్య ధర్మాసనము కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ముంబై–V వర్సెస్ స్వస్తిక్ రేయాన్ ప్రాసెసర్స్ (2007(209)ELT 163(3) యొక్క తీర్పును మా ముందు వుంచినారన్న విషయాన్ని సూచిస్తున్నాము. ఇందు సెల్యులోసిక్ సన్నని నూలు, పాలిస్టర్ మరియు జిగత మిశ్రమముతో తయారు చేసిన నూలు వడుకుట “తయారీ” కాదని పైన కేంద్రీయ ఉత్పత్తులపై విధించే పన్ను చట్టము (Central Excise Act) నందలి సెక్షన్ 2(f) చెప్పుతున్నది. మా అభిప్రాయము నందు, పైన ఉదహరించిన తీర్పు, ప్రస్తుత కేసునందలి వాస్తవాలకు, పరిస్థితులకు వర్తించదు. పైన పేర్కొన్న విధంగా POY అనునది ఒక అసంపూర్తి ఉత్పత్తి. ఇది ఒక ముడి పదార్థము మరియు పరిశ్రమలో వుపయోగపడే పదార్థము. అట్టి ముడి పదార్థము మరియు పరిశ్రమలో వుపయోగపడే పదార్థము థెర్మో మెకానికల్ పద్ధతి కారణంగా చిక్కనైన నూలుగా మార్పు చేయబడుతుంది. POY వస్త్రములను తయారు చేయుటకు పనికి రాదు. POY, పైన చెప్పిన విధంగా పాక్షికంగా సిద్ధము చేయబడిన నూలు, అయితే సెల్లులోసిక్ సన్నటి నూలు అన్నది చివరి ఉత్పత్తి, చెప్పవలెనంటే దాన్ని తిన్నగా వస్త్రములను తయారు చేయుటకు ఉపయోగించవచ్చును. ఒకవేళ ఈ

నిర్వచనాన్ని మనసు నందు పెట్టుకొన్నట్లయితే, స్వస్తిక్ రాయోన్ ప్రాసెసర్స్ కేసు (పైన చెప్పబడింది) నందలి తీర్పు ప్రస్తుత కేసు నందలి వాస్తవాలకు వర్తించదు.

10. మేము పైన చెప్పిన హెచ్చరికను మరొకసారి పదే పదే చెప్పుతున్నాము. ఈ మా ప్రస్తుత కేసునందలి ఈ మా తీర్పు, ఈ కేసు యొక్క వాస్తవాలకు మాత్రమే పరిమితము చేయవలెను. ప్రతి విషయములో అల్లుటను మరియు వడుకుటను కేవలము తయారీగా మేము చెప్పుటలేదు. థెర్మో టెక్నికల్ పద్ధతి వడుకుట మరియు అల్లుట యందు అంతర్లీనముగా వుంటుంది, మరియు అది పాక్షికముగా సిద్ధము చేయబడిన నూలు తయారీ పద్ధతికి ఉపయోగపడుతుంది. ఈ పరిస్థితుల యందు స్వస్తిక్ రాయోన్ ప్రాసెసర్స్ కేసు (పైన చెప్పబడింది) నందలి తీర్పు వర్తించదు.

11. పై పరీక్షను, ప్రస్తుత కేసునకు వర్తింపచేసినప్పుడు, మేము ఇచట ప్రకటించబడిన ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పు బలహీనమైనది కాదని మేము భావిస్తున్నాము. కావున, శాఖ ద్వారా దాఖలు చేయబడిన సివిల్ అప్పీళ్ళు, ఖర్చుల గురుంచి ఎటువంటి ఆదేశములు లేకుండా కొట్టివేయబడినవి.

శాఖచే దాఖలు చేయబడిన అప్పీళ్ళు కొట్టివేయబడినవి.

అనువదించబడిన ఆంగ్ల పుటలు:6

అనువాదకుడు: BVS